ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-1, (Jan-Mar), 2025

# బాహు బహుజన ఆవేదన గొంతుక నీలి కళ్ళ నేల

కే అమృత జ్యోత్స్న

పరిశోధక విద్యార్థి, తెలుగు శాఖ,విక్రమ్ సింహపురి విశ్వవిద్యాలయం నెల్లూరు

Article Received: 05/01/2025 Article Accepted: 10/02/2025 Published Online: 11/02/2025

DOI:10.53414/Sahithyatharangini.2025.2108

**వ్యాస సంగ్రహం:** తన తొలి కవితా సంపుటి "యాలైపూడ్సింది" తోనే కేంద్ర సాహిత్య యువపురస్కారం అందుకున్న కవి పల్లిపట్టు నాగరాజు గారి కలం నుంచి వెలువడిన మరో కవితా సంపుటే "నీలి కళ్ళ నేల".తన తొలి పుస్తకం యాలైపూడ్సింది తోనే అనేక సాహిత్య అభిమానులను ఏర్పరచుకున్న ఈ పల్లిపట్టు నాగరాజు గారి ఈ "నీలి కళ్ళ నేల" సైతం ఏమాత్రం నిరాశ పరచదు.తన తొలి కవితా సంపుటి తోనే కేంద్ర సాహిత్యయువ పురస్కారం రావడం, అనేక సాహిత్య సంస్థల నుంచి పురస్కారాలు వరించడంతో అతను బహుశా విజయంతో మత్తులో ఉండిపోయాడా?అని అనుకునే వారి ఆలోచనలను వదిలించేలా తన కవిత్వాఝురితో మరింత ముందుకు సాగేలా ప్రతి ఒక్కరిని ఆలోచింపచేసేలా ఉంటుంది ఈ కవితా సంపుటి.అనాదిగా దళితులపై జరిగే అవమానాలు ఆగాయిత్యాలను వారుభరిస్తూ వారి దుఃఖాన్ని, కోపాన్ని, ఆవేశాన్ని, ఆవేదనను, ఆత్మాభిమానంను వర్ణించేదే ఈ"నీలి కళ్ళ నేల" కవితా సంపుటి ఉద్దేశం.

**కీలక పదాలు:** నీలి కళ్ళ నేల, పల్లిపట్టు నాగరాజు, వచన కవిత్వం, రాయలసీమ యాస.

**ఉపోద్ఘాతం:** ఈ 21వ శతాబ్దంలో అజ్ఞానంతో కొట్టుమిట్టాడే జాతికి కొంత ఊరట కలిగించడానికి ప్రయత్నించి అభ్యుదయ రీతిలో ప్రతి కవిత విప్లవంగా, కొన్ని పల్లె బ్రతుకుల హృదయానికి దగ్గరగా ఉండేలాగా కవిత్వం రాసి మొదటి కవిత సంకలనానికే కేంద్ర సాహిత్యయువ పురస్కారము (2022)పొంది ఈ తెలుగు సాహిత్య రంగంలో ప్రత్యేక స్థానాన్ని పొందిన వారు పల్లిపట్టునాగరాజు గారు.సంఘసంస్కరణ, మానవతావాదం, మార్క్స్ దృక్పథం కథానాంశాలుగా తమ కలంలని ఆయుధాలుగా ప్రయోగించిన కవుల్లో పల్లిపట్టు గారు ఒకరు అని చెప్పవచ్చు.బహుజన వ్యక్తుల మనుగడ, సామాజిక సమస్యలు, సర్వ మానవ సౌభ్రాతృత్వం, స్నేహశీలత ప్రధాన లక్ష్యాలుగా రచనా వ్యాసంగాన్ని కొనసాగిస్తున్న కవి పల్లిపట్టు గారు. 'యాలైపూడ్సింది'రచయితగా తెలుగు సాహితీ లోకానికి పరిచయమైన ఈ పల్లిపట్టు నాగరాజు గారు చిత్తూరు జిల్లా రచయితల్లో చెప్పుకోదగ్గ వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు.తన నుంచి వచ్చిన మరో పుస్తకమే నీలి కళ్ళ నేల.

ఇందులో 55 కవితలు ఉన్నాయి.పదునైన ప్రశ్నించే శైలి, ధారాళంగా, అమృత వర్షినిగా వర్ణించింది ప్రతి కవితలో. ఎట్టి కవులైతే అయితే విపరీతమైన భాషాభిమానం కలిగి ఉంటారో అట్టి వారికే పద ప్రవాహం సాధ్యమవుతుందని మరోమారు నిరూపించారు పల్లిపట్టు గారు. పాఠకుడు ఆ

పదప్రవాహంలో తలమునకలవుతాడు,తన్మయుడవుతాడు, ఆలోచనలో పడతాడు, ఆవేదనకు లోనౌతాడు చివరిగా కవి గారి మనోవేదనని అర్థం చేసుకుంటాడు.

**విషయం:** పల్లిపట్టు నాగరాజు గారు తన సాహిత్యంలో ఎక్కువగా వచన కవిత్వంను ఆశ్రయించారు.రాయలసీమ వాసి కావడం చేత తన కవితలలో, కథలలోఆముద్రిత రచనలలోనూ రాయలసీమ మాండలికాలు ఎక్కువగా ఉంటాయని భావించవచ్చు.శ్రీశ్రీ గారు అన్నట్టు "వచన గీతానికి ప్రాణ పదలక్షణం గమన వైవిధ్యం. ఇది సంభాషణ లోని, యాసలు, కాకువులూ, ఉచ్చారణ విశేషాల మీద ఆధారపడి ఉంటుంది" అంటే చందోరహితమైన కేవల వచనంలో భావ లయ ప్రధానంగా పలికే కవిత్వానికి వచన కవిత్వమని మనం గ్రహించవచ్చు.ఇక పల్లిపట్టు నాగరాజు గారి 'నీలికళ్ల నేల' యందలి కవితా సంపుటి కవితలను గమనించినట్లయితే బహుజనుల సమస్యలను చూపడమే కాకుండా, వాటి పరిష్కారాలను కూడా సూచించేలా రాశారు. ఇదే సాహిత్యంలో సామాజిక బాధ్యత అనే ప్రధాన భావన. రచయిత తన రచన ద్వారా సమాజంపై ఒక స్పష్టమైన ప్రభావం చూపగలిగితే ఆ రచనలు నుండి సమస్యలు అందరికీ కనిపిస్తాయి, కానీ ఆ సమస్యల మూలాలు, వాటి పరిష్కార మార్గాలు ఎలా ఉంటాయన్నది అందరికీ అర్థం కాకపోవచ్చు. కానీ ఈ కవి తన పరిశీలనతోనో లేక స్వయంగా అనుభవించో ఆయా సమస్యల్ని లోతుగా అధ్యయనం చేసి, వాటి పరిష్కారాలను ప్రతిపాదించాడనేది స్పష్టమవుతుంది.ఈ కవితలలో సమాజంలోని పలు సమస్యలతో పాటు, వాటి పరిష్కార మార్గాలను కూడా చర్చించారు. ఆయా కవితలు పాఠకుడిలో ఆలోచనలు రేకెత్తించటమే కాకుండా, సమాజంపై తన బాధ్యత ఏంటి అన్న దానిపై స్పష్టతను ఇస్తాయి.

యుద్ధ ఘీంకార స్వరం:
గుక్క పట్టి ఏడుస్తున్న వర్తమానాన్ని
గుండెలకెత్తుకు ఓదారుస్తున్న వాడిని
****
ఆగాగి వచ్చిపోతున్న చల్లగాలి సాక్షిగా
ఉండుడి రాలే రేలపూల చెట్టు కాడా
నాకోసం ఎదురు చూస్తుంటావని తెలుసు కానీ
మన్నించు ప్రియా
దేశం నిండా పారుతున్న విద్వేషాన్ని శుద్ధి చేసి
దుఃఖము లేని ఓ సాయంత్రంన
నీ ఎదపై ప్రేమ తొమ్మిదై వాలిపోతాను.
****
ప్రియా..
మనం కాకపోతే
దేశాన్ని ఎవరు పట్టించుకుంటారు చెప్పు

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-1, (Jan-Mar), 2025

మనం లేకపోతే మనుషులు ఏమైపోతారో చెప్పు..!
(ప్రేమ తుమ్మెద కవిత -పుట -20)

ఈ కవిత నువ్వు పరిశీలించినట్లయితే కవి ఒవైపు హృదయంలోని లాలిత్యాన్ని చూపిస్తూనే, హృదయ ఆవేదనను ఆక్రందనను కూడా కురిపిస్తున్నారు.ప్రియా ఈ దేశాన్ని మనము కాకపోతే ఎవరు పట్టించుకుంటారు చెప్పు అంటూ ఓవైపు కవ్విస్తూనే మానవత్వాన్ని మంటగలిపే ఈ మారణ హోమాల్ని ఆపాలంటూ తనదైన శైలిలో దిక్కారస్వరఝురి వినిపించారు.

మరో కవిత లో.,
ఏదో ఒకటి చేయాల
ఈ ముదనష్టపువాన కురిసి కురిసి
కొట్టాలనీన్నీ ఉరిసి ఉరిసి
రొచ్చురొచ్చుయ్ పోయాయి
గొడ్లు బిడ్డలు గెడ్డెలా తింటాయి?
కంటి నిండా నిద్ర ఎలా పోతాయి?? కసువెత్తి, పేడ దీసి శుద్ధిచేయాలా
పసుపు యాపాకో కలిపి
కట్టుగొయ్యలుకాడ జోరీగలు వాలకుండా కళ్ళాపుజల్లాల!
**** ***** *****
ఏదో ఒక వైదికం జేసి
గొడ్ల నైనా బిడ్ల నైనా కాపాడుకోవాల
బిడ్డలు బతికే కాలాన్ని కంటిలో ఒత్తులేసుకుని మరి
కాపాడుకోవాల!
(వైదిగం జెయ్యాల-పుట-45)

ఇలాంటి ధిక్కార ధోరణితో సాగే కవితలు ఈ పుస్తకం నిండా అనేకం ఉన్నాయి.చిన్న చినుకుల మొదలైనట్టు కనిపించే ఈ కవిత ప్రతి హృదయంలో పెద్ద తుఫాను రేపెడుతుంది.దేశంలోని అవినీతి ఆరాయింపుకు నీతి కారం పోయాలా అంటూ తనకు తెలిసిన ఏదో వైద్యాన్ని కవితతో నిశ్చయంగా, నిర్భయంగా చెబుతున్నారు.

రాజకీయ వ్యంగ్యధోరణి:
నిన్నొక పాలకొన్ని కలిశాను
కాళ్ళుఊపుతూ తాపీగా
తాంబూలాలు తింటూ నిమ్మలంగా
ఏ కంగారు లేకుండా నిర్భయంగా
తెల్లని సోఫాలో దేవుడులా ఉన్నాడు

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-1, (Jan-Mar), 2025

అయినా...
దేవుడు ఏ గాడిదనైనా ఆరనిస్తాడా..! అన్యాయమైందని నోరు తెరవనిస్తాడా..!
(దేవుడి పాలన -పుట 23)

దేవుడి పాలన అంటే ఇక్కడ రాజకీయ నాయకుడి పాలన అనే అర్థం.రాజకీయ నాయకుడినే దేవుడిగా భావించి జెండాలు ఊపేవాళ్లు గాడిదలతో పోలుస్తూనే, నిజంగా గాడిదలకు ముందు కాళ్ళను కట్టేస్తే వెనుక కాళ్లతో తంతాయి. వీళ్ళు అరవలేని గాడిదలు అంటూ వాపోయారు.

మతవిద్వేశకుడిగా:
కాలాన్ని
కత్తులు కట్టిన కోడిపుంజును చేసి
నెత్తురు ఎల్లవులుగా పారుతున్న
ఏమి ఎరగనట్టు వేడుక చూసే
కుట్రపూరిత కంటి సైగలొక వైపు
కూలుతున్న ఇంటి పైకప్పులొక వైపు
కేవలం
దిష్టిబొమ్మల్లా మిగిలిపోతున్న ప్రజా
మన అడుగులెటువైపు??
****
నీలి రెక్కల కోడి పెట్టను పిలవండి
ఈ భక్తి రంగు పురుగులు నుంచి
ఈ దేవుడు భజన పురుగుల్ని నుంటి
మన నేలను
మన చేలను
కావలి గాసుకొని కాపాడుకుంటాయేమో..!
(నీలి కళ్ల కోడి కూత -పుట-28)

ఏ మతమైనా ప్రజలకు హితం అంటే మంచి నేర్పాలి. మంచిని సంపాదించి పెట్టాలి అంతే తప్ప అది మనిషికి మత్తు కలిగించేదిగా ఉండకూడదు ఏ మతమైనా సమాజానికి మంచిని సమకూర్చేది కాకపోతే దానిని వదిలేయాలి.మతం మనుషుల్ని కలపాలి.కలిసి ఉన్న మనుషులని విడగొట్టరాదు.మతం మనుషుల మధ్య ఉండే అడ్డుగోడల్ని పగలగొట్టాలి.మనుషుల మధ్య స్నేహం పెంచాలి ద్వేషం పెంచరాదు.మతం మానవుల మధ్య సామరస్యం కలిగించాలి ఇది చేయలేనప్పుడు మతం అక్కరలేదు అంటూ మనుషులలో మతం పేరుకుపోతోందని దేశభక్తి మాయమవుతుందని ఇలా విత్తనాలుగా మనసులలో పేరుకుపోయిన మతాన్ని చీల్చే నీలి కళ్ళు కోడి రావాలని కవితలో పేర్కొన్నారు.

ఐక్యతవిలువలు అర్థం అయ్యేలా:
ఉదయం తరగతి గదిలోకి
చీమలు కొన్ని బారులు కట్టివచ్చాయి
చెప్పే పాఠం అంత తీయగా ఉందో
పాఠం వింటూ ప్రశ్నలవుతున్న
పిల్లల మాటలంత మధురంగా ఉన్నాయో?
****
పిల్లలు
చీమల్ని కన్నార్పకుండా చూస్తున్నారు
చీమలు పిల్లల్ని పైకెత్తి చూస్తున్నాయి
కులం వదిలి
కుళ్ళు వదిలి
కలిసికట్టుగా ఉండే
ప్రపంచం ముందు తలెత్తుకుని బతకవచ్చని
పాఠం చెబుతున్నట్టు
అందమైన బొమ్మను చిత్రించిన నిమిషాలవి.!
తరగతి గదిలో చీమలు

ఈ కవిత్వంలో పల్లిపట్టు నాగరాజు గారు చీమలు సాధారణంగా చక్కెర ఏ వైపు ఉంటే ఆవైపుకు పయనిస్తాయి.ఇక్కడ తరగతి గదిలోకి వచ్చాయి అంటే పిల్లల మాటలు అంత మధురంగా ఉన్నాయని అందంగా వర్ణిస్తూనే పిల్లలకి హితబోధ చెబుతున్నట్టు ఉన్నాయట.కలిసికట్టుగా ఉండాలని బోధిస్తూనే మనలోని సత్య వాక్యాలను చెరిపేస్తే తమలా కుట్టి పోవాలని కూడా చెబుతున్నాయని ఓవైపు చీమలు, పిల్లల పుస్తకాలలోని అక్షరచీమలు కలిసి గొంతెత్తి పాడుతున్నాయని చక్కగా వర్ణించారు
(తరగతి గదిలో చీమలు -పుట-35)

శ్రామిక జనపక్షవాదిగా
పైనుంచి చూస్తే
సన్నని దారం లా చైనా గోడ కనిపించినట్లు
పై బండిలో వచ్చే పరదేశి కళ్ళకు
తెల్లని జంధ్యాపోగుల్లా కనబడతాదేమో
రంగులేమన్నా వేస్తున్నావా?
బహు'వర్ణాల' రూపకర్త మనవడా!

మావి మురికి బతుకులే కావచ్చు మోగుతున్న దరిద్రాల్లో ఎగుతూ బతకచ్చు
మేమీ నేల పై ఉండకూడనోళ్ళమన్నట్టు

హీనాతి హీనంగా లెక్కించే దేన్నైనా పరమపవిత్రంగా కళ్ళకద్దుకుంటామా..?
నా ప్రియమైన ఏలికా
కేవలం గోడలు మాత్రమే కట్టేవోడా
నీకు మేమేమీ కడుతున్నామో ఊహించు?!
(బ్రూట్ వాల్ ఆఫ్.. పుట -103)

నాలుగు వర్ణాల వారికి శారీరక శ్రమతో కూడిన వ్యవసాయ అభివృద్ధిలోనే జీవితము ఉందంటారు.'పొలాలన్నీ హలాల దున్ని' అన్నారు శ్రీశ్రీ. బ్రహ్మంగారు కూడా శ్రామిక జనపక్షపాతే.వీరి వారసత్వము పునికి పుచ్చుకున్న వారు పల్లిపట్టు నాగరాజు గారు. పల్లిపట్టు నాగరాజు గారు కూడా శ్రామిక జనపక్ష పాతే.ఏ వర్గం శ్రమ మీద ఆధారపడి ఈ సమాజం జీవిస్తున్నదో దానినే అవమానిస్తున్నది అని వాపోయారు.

కుల వ్యవస్థ పై ఓ మొటికాయ:
కులం వాసన అనే కవితలో
నీ కులం వాసన ముందు
నా కోరవాసన ఏ పాటిది…!?
(కులం వాసన-పుట-74 )

మరో బొమ్మల భారతం అనే కవితలో..
అటొక బొమ్మ
ఇటుక బొమ్మ
ప్రపంచంలో ఎత్తైన బొమ్మ
ప్రపంచంలో లావైన బొమ్మ
ప్రపంచంలో తిరుగులేని బొమ్మ
పౌరుషాన్ని ప్రపంచానికి చాటే బొమ్మ
అయ్యా
ఇది బొమ్మల భారతం
బడుగుల నెత్తిమీదుగా
అందాలెక్కుతున్న అందాల నవ భారతం
(బొమ్మల భారతం -పుట -122).

ఈ సృష్టిలోని ప్రాణులలో మనిషి కూడా ఒక ప్రాణి. మానవేతర ప్రాణులకు కులం లేదు. మనిషికి మాత్రం కులం ఉంది. మనిషే ఈ కులాన్ని సృష్టించాడు. ఇది ఒక కుట్ర వంపుగా, అన్యోన్యంగా బ్రతుకుతున్న మనుషుల మధ్య కులం అని అడ్డుగోడ కట్టాడు వెనకటి వాడెవడో.ఆ గోడను పగలగొట్టలేక దేశం సతమవుతుంది.ప్రతి కులము తాను మరో కులం కన్నా వేరే గొప్ప

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-1, (Jan-Mar), 2025

అనుకుంటుంది.ఒక కులాన్ని మరొక కులం పీడించే సాంఘిక ధర్మం ఏర్పడినది కులం ఉమ్మడి జీవితాన్ని నాశనం చేస్తోంది.కొన్ని కులాలకు ఎక్కడలేని సామాజిక గౌరవం తక్కిన వాటికి తక్కువ స్థానం ఇవ్వడం మనం గమనిస్తూనే ఉంటాం. దీనినే నిచ్చెన మెట్ల సమాజం అని కూడా ఒకప్పుడు బి.ఆర్ అంబేద్కర్ ప్రస్తావించారు.అంతేకాదు కులం సాంఘిక నిరంకుసత్వానికి కేంద్రం అని కూడా అన్నారు. పల్లిపట్టు నాగరాజు గారు రాసిన ఈ కవిత కుల వ్యవస్థ మీద వేసిన ఓ మట్టికాయ.అన్ని ప్రాణులు తిండి తినే బ్రతుకుతుంటే,తిండి దగ్గర కులం ఎందుకు అన్నది వీరి ప్రశ్న. ఈ ప్రశ్నకు కులం సృష్టికర్తలు, కులాన్ని సమర్థించే వాళ్లే సమాధానం చెప్పగలరు.కుల వ్యవస్థ నశించాలి అని బలంగా కోరుకున్న గొప్ప వ్యక్తులలో పల్లిపట్టు నాగరాజు గారు

దళిత పక్షపాతిగా:
అర్థాకలి పుండు
నిద్ర కంటిలో నలుసు
అవమానపు బాధ
ఆత్మ అభిమానపు గొంతులో ముళ్ళు
రగిలే కన్నీళ్లు
కంఠంలో నిలుపుకున్న బైరాగి స్వామి
కంటికి కొనుక్కు లేకుండా చేసే చీకటి గానం
వేకువ తాకేనా??
వెలుగు తాకేనా??
(రెప్ప వాలని పాట-పుట-43)

ఈ లోకము దళితులపై చూపించే అవమానపు గాయాలని తట్టుకుంటూ, తన దుఃఖాన్ని దిగుల్ని దిగమింగుకొని, తను కార్చే కన్నీరు చెరువులా మారినేల తడుస్తోందట అయినా ఈ చెవిటి లోకం తన బాధను ఎలా గ్రహిస్తుందని వాపోతున్నాడు అనే కవితలో.

ముగింపు: నీలి కళ్ళ నేల అనే పేరు పెట్టారంటే దీని వెనక ఎంతో లోతైన భావనను మనం అర్థం చేసుకోవాలి.యుగయుగాలుగా ఎన్నో అవమానాలు, అఘాయిత్యాలు నిప్పుల గుండంలో కాలిపోతూ ఆ పెను మంటలని ఆరిపేందుకు సిద్ధపడుతున్న అట్టడుగు సమూహ దుఃఖమని,కోపమని,ఆవేశమని,ఆవేదనని,ఆత్మ అభిమానపురూపమని దీని అర్థం.ఈ కవితా సంపుటిలోని కవితలు మనకు ఒక సామాజిక సందేశాన్ని అందించడమే కాదు, వ్యక్తిగత మరియు సమాజపు బాధ్యతలను గుర్తు చేస్తాయి. పాత ఆచారాలను మార్చడం, సాంఘిక, ఆర్థిక, మరియు రాజకీయ వ్యవస్థల్లో న్యాయాన్ని స్థాపించడం వంటి అంశాలు పాఠకులను ఆలోచింపజేస్తాయి. మొత్తానికి, ఈ కవితలు సమాజంలో మార్పు అవసరాన్ని, సమానత్వం ప్రాముఖ్యతను మరియు వ్యక్తిగత బాధ్యతలను స్పష్టంగా తెలియజేస్తాయి. ఇవి పాఠకులను కేవలం భావోద్వేగానికి మాత్రమే కాదు, ఆచరణకు కూడా ప్రేరేపిస్తాయి. తనదైన కవనశైలితో జీవన పరమార్థాన్ని, సామాజిక బాధ్యతను, మరియు మార్పు శక్తిని అద్భుతంగా వ్యక్తపరిచారు పల్లిపట్టు నాగరాజు గారు

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-1, (Jan-Mar), 2025

'యాలైపూడిస్తుంది' అనే కవిత సంపుటిలో చూసిన దిక్కార స్వరమే ఇందులోను కనబడుతుంది.ఈ కవితా సంపుటిలో ఎక్కువగా దుఃఖంలోనే తత్వం, జీవితం, పోరాటం చవిచూశారు కాబట్టే వేల వేల సంవత్సరాల తీరని దుఃఖంలో నుంచి వస్తున్న కవిత్వంలా సాగుతున్నాయి వీరి కవితలు.అంబేద్కర్ ఆలోచనలు,నగేష్ బాబు వంటి దళిత కవుల వారసత్వం , రాయలసీమ యాస చేరడంతో మరింత ఘాటుగా, సహజ సిద్ధంగా తనకు గల దళిత ధిక్కార ధోరణి అందిపుచ్చుకొని రాసిన రాజకీయ బహుజన కావ్యమే ఈ "నీలికళ్ళ నేల".

పాద సూచికలు:
1.ప్రేమ తుమ్మెద కవిత -పుట -20
2.వైదిగం జెయ్యాల కవిత-పుట-45
3.దేవుడి పాలన కవిత-పుట 23
4.నీలి కళ్ల కోడి కూత కవిత-పుట-28)
5.తరగతి గదిలో చీమలు కవితపుట -35
6.బ్రూట్ వాల్ ఆఫ్.కవిత పుట -103
7.కులం వాసన-కవితపుట-74
8.బొమ్మల భారతం కవిత-పుట -122
9.రెప్ప వాలని పాట కవితపుట-43

**ఆధార గ్రంథాలు:**
1.నీలి కళ్ల నేల -పల్లిపట్టు నాగరాజు -ఛాయా సెంటర్ -హైదరాబాద్ -2025
2.రామమోహన్ రాయ్ కడియాల_ 'తెలుగు కవితావికాసం '(ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి , హైదరాబాద్ – 1982)
3.రామారావు, సంపత్ కుమార్ 'వచన పద్యం, లక్షణ చర్చ ' (నాగార్జున ప్రింటర్స్, ముషీరాబాద్ )
4'ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు కె.కె.రంగనాథాచార్యులు(ఆంధ్ర సారస్వత పరిషత్,హైదరాబాద్ 1982)
5.యాలైపూడిస్తుంది-పల్లిపట్టు నాగరాజు -కవి సంగమంప్రచురణ -2020